తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
శనివారం
03 మే 2025
పేజీలు : 8




## పేద ప్రజల సొంటింతి కల..

# కలగానే మిగలనుందా?



**మర్రిగూడ, మే 2 (జనంసాక్షి)**

పేదోడి సొంతింటి కల సహకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్లు పథకాన్ని ప్రారంభించింది, గత 10 ఏళ్ల నుంచి పేద ప్రజలు ప్రభుత్వం ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారు,మర్రిగూడ మండలానికి 505 ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసింది, కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజమైన అర్హుల కాదని సొంత ఎజెండాతో తమకు అనుకూలంగా ఉన్నవారికి మాత్రమే ఇండ్ల జాబితాను సమర్పించారు, ప్రతి గ్రామంలో లబ్ధిదారుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోయింది, సగం ఎమ్మెల్యే వర్గానికి మరో సగం పాత కాంగ్రెస్ పార్టీ కి, ఒకటి రెండు మిత్రపక్షానికి కూడా అవకాశం ఇచ్చినట్లు తెలుస్తుంది, అక్కడక్కడ పంపకాలలో తేడా రావడంతో గ్రామాలలో బహిరంగంగానే నాయకులు తీవ్రంగా విమర్శించుకుంటున్నారు,

కానీ గ్రామాలలో నిజమైన అర్హులను పక్కనపెట్టి అధికార పార్టీ నాయకులు సొంత ఎజెండాతో లబ్ధిదారుల జాబితాను రూపొందించారు, రాజకీయ నాయకులు రూపొందించిన జాబితాను అధికారులు ఆమోదించడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి, ప్రభుత్వం నుంచి వచ్చిన 505 ఇందిరమ్మ ఇండ్ల జాబితాను అధికారులు రహస్యంగా ఉంచడంపై తీవ్ర అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి, పూర్తి పారదర్శకంగా ఉండవలసిన అధికారులు దొంగలకు సద్దికుడు కట్టడం వెనుక కారణం ఏమిటి అని ప్రజలు చర్చించుకుంటున్నారు,

- లబ్ధిదారుల ఎంపిక.. ఎమ్మెల్యే వర్గానికి సగం..
- పాత కాంగ్రెస్ పార్టీకి సగం... ఒకటి రెండు మిత్రపక్షానికి
- రెండు వర్గాల మధ్య తీవ్ర స్థాయిలో యుద్ధం
- నిజమైన అర్హుల జాబితా పక్కన పెట్టిన..కాంగ్రెస్ పార్టీ నాయకులు?
- జాబితాలో సగానికి పైగా అనర్హులే..
- నిరుపేదలకు అందని ప్రజా ప్రభుత్వం సంక్షేమ ఫలాలు
- నాయకులు రాసిచ్చిన పేర్లనే.. అధికారుల ఆమోద ముద్ర
- ప్రభుత్వం నుంచి వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల జాబితా రహస్యంగా ఉంచిన అధికారులు?
- గ్రామాలలో చిచ్చు రేపుతున్న ఇందిరమ్మ ఇండ్లు
- స్థానిక ఎన్నికలలో అధికార పార్టీపై తీవ్ర ప్రభావం

నిరుపేద ప్రజలను కాదని కాంగ్రెస్ పార్టీ కి చెందిన వారికి మాత్రమే ఇల్లు కేటాయించడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి, గ్రామాలలో ప్రజలు లకు అన్యాయం చేసిన ప్రజా ప్రభుత్వం పై తుమ్మెత్తి పోస్తున్నారు, ఏ మాత్రం అర్హులు కాని వారిని జాబితాలో ఏ విధంగా పేర్లు రాస్తారని ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు భజన చేసేవారికి జాబితాలో చోటు కల్పించడంపై సర్వస్త్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

మిగతా 2లో



## విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**భద్రాచలం మే 02 (జనంసాక్షి) :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో త్రివేణి హై స్కూలు పాఠశాల కళాశాల విద్యార్థులను భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు సన్మానించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విద్యార్థులు పరీక్షలలో 92 శాతం ఉత్తీర్ణత స్కూల్ ఫస్ట్ నిఖిల్ 600 మార్కులకు గాను 587, ద్వితీయ గీతా మాధవి 583, తృతీయ ఎస్ లక్ష్మి హాసిని 582,

మిగతా 2లో

## సిల్వర్ మెడల్ సాధించిన వారిని అభినందించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**భద్రాచలం మే 0 2 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హిమాచల్ ప్రదేశ్ లోని 5 కె యం రన్నింగ్ ఛాంపియన్షిప్ లో సిల్వర్ మెడల్ సాధించిన చిట్టిమల్ల డేవిడ్ రాజ్ ని భద్రాచలం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు తెల్ల వెంకటరావు అభినందించారు. 10 కెఎం లో రన్నింగ్ ఫస్ట్ ప్లేస్,1500 ఎం ఫోర్త్ ప్లేస్ లో విజయం సాధించిన వారిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన చిట్టిమల్ల డేవిడ్ రాజు ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే నా ప్రధాన లక్ష్యం

**అనారోగ్యానికి గురైన వారికి ఎల్ ఓ సి తో ఆసరాగా నిలుస్తున్న ఎమ్మెల్యే**

**ఆపదలో నేనున్నానంటూ నిరుపేదలకు అండగా నిలుస్తున్న దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్**



**దేవరకొండ, మే 02 (జనంసాక్షి)**

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే అధికారపు క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గంలోని పలు మండలానికి సంబంధించిన సీఎం ఆర్ ఎఫ్ కింద మంజూరైన 205 మంది లబ్ధిదారులకు 68లక్షల 78వేల రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు వరం అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే, ఎంపిల కార్యాలయాల వద్ద చెక్కుల కోసం పడిగాపులు కాచేవారని, నేడు లబ్దిదారులకు నేరుగా అందజేయడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరఫున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీలకతీతంగా

మిగతా 2లో

## పేద ప్రజల సొంటింతి కల.. కలగానే మిగలనుందా?

కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన పనికి పేద ప్రజలకు అందని ద్రాక్ష లాగా ప్రజా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు మారాయి, ఇదేవిధంగా కొనసాగితే భవిష్యత్తులో పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల విషయంలో పార్టీ నాయకులు పరస్పరం దూషించుకున్నట్లు సమాచారం, ఎమ్మెల్యే వర్గం పాత కాంగ్రెస్ వర్గం గా రెండుగా చీలి ఇరువర్గాల మధ్య తీవ్ర దుమారం రేపుతుంది, తమకు నచ్చిన వారికి ఇల్లు కేటాయించలేదని వర్గం అంటే ఇంకో వర్గం మాకు నచ్చినట్లు కార్యకర్తలకే ఇండ్లు కేటాయిస్తామని చెప్పడంతో ఇరు వర్గాలు గ్రామాలలో రచ్చ రచ్చ చేస్తున్నారు, దీని ఎఫెక్ట్ స్థానిక ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులపై తీవ్రంగా పడనుంది, తక్షణమే తేరుకొని నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేస్తే నష్టాన్ని కొంతవరకు తగ్గించవచ్చునని రాజకీయ విశ్లేషకులు అంటున్న మాట!

### పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే నా ప్రధాన లక్ష్యం

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తూ, అర్హులైన పేదలకు న్యాయం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతుందని అన్నారు.అనంతరం పలు మండలాల కళ్యాణ లక్ష్మీ మరియు షాది ముబారక్ చెక్కులను స్వయంగా లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ముఖ్య నాయకులు, పిఏసిఎస్ చైర్మన్లు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పలు మండల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

చతుర్ద కార్తికేయ 581, పంచమ పి వర్షిత 581 మార్కులు సాధించారు. అలానే 500 మార్కులకు పైగా 57మంది, 450 మార్కులకు పైగా 20 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే వసతుల్లో చదువుకొని మంచి మార్కులు సాధించిన విద్యార్థులను, వారికి విద్యను అందించే త్రివేణి హై స్కూల్ ఉపాధ్యాయులను, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని ఎమ్మెల్యే శాలువా కప్పి సత్కరించి అభినందించారు.

## విద్యుత్ ఘాతంతో ఐదు పాడి గేదెలు మృతి

**సబ్ స్టేషన్ ఎదుట గ్రామస్తుల ఆందోళన**



కారేపల్లి, మే 02 (జనంసాక్షి) : విద్యుత్ ఘాతంతో ఐదు పాడి గేదెలు మృతి చెందిన ఘటన శుక్రవారం కారేపల్లి మండలం బొక్కలతండ సమీపంలో చోటుచేసుకుంది. బుధవారం రాత్రి ఈదురుగాలులకు బొక్కలతండా సమీపంలో వ్యవసాయ బావులకు వెళ్ళు విద్యుత్తు లైను ఆరు స్తంభాలు నెలకొరిగాయి విద్యుత్తు స్తంభాలు పడిపోయిన విషయాన్ని రైతులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చారు విద్యుత్ సరఫరాను నిరుపేసినట్లు అధికారులు రైతులకు తెలిపారు ఈ క్రమంలో బొక్కల తండాకు చెందిన భానోత్ హతీరాం అనే రైతు చెందిన ఐదు పాడి గేదెలు మేతకు ఆ ప్రాంతానికి వెళ్లాయి. ఆ ప్రాంతంలో పడిపోయిన విద్యుత్ లైన్ ను తాకిన గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి.

**సబ్ స్టేషన్ ఎదుట గ్రామస్తుల ఆందోళన**

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఐదు పాడి గేదెలు ఆరోపిస్తూ బొక్కలతండ గ్రామస్తులు కారేపల్లి క్రాస్ రోడ్ లోని విద్యుత్ సబ్ స్టేషన్ ఆందోళనకు దిగారు. విద్యుత్ స్తంభాలు పడిపోయాయని బుజ్జి అధికార్లకు సమాచారం ఇచ్చిన వారి నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. విద్యుత్ స్తంభాలు పడే ప్రాంతంలో విద్యుత్తు లైనుకు సరఫరా నిలిపివేశామని అధికారులు తెలిపారని, దీంతో పశువులను మేతకు ఆ ప్రాంతానికి పంపినట్లు గ్రామస్తులు తెలిపారు. విద్యుత్ స్తంభాలు పడిపోయిన విద్యుత్ లైన్ కు విద్యుత్ సరఫరా నిలిపివేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గేదెలు చనిపోయిన రైతుకు పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.




## నడిమూరు వైకుంఠదామానికి స్థల దానం

**కారేపల్లి, మే02(జనంసాక్షి) :** కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి పంచాయతీ, నడిమూరు గ్రామంలో స్మశాన వాటిక లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో మృతి చెందింతే చిన్నసన్నకారు రైతులు తమ చేలలో దహన సంస్కారాలు చేస్తున్నారు. భూమి లేని పేదల కుటుంబాలలో వ్యక్తులు మరణిస్తే ఇతరుల దయాదక్షణ్యాలపై ఆధారపడి ఉండాల్సి ఉంటుంది. ఈక్రమంలో గ్రామస్తులు ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి ఆలయ ట్రస్ట్, పర్సా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు దృష్టికి తీసుకవెళ్లటంతో స్పందించిన ఆయన నడిమూరు గ్రామంలో తన ఆధీనంలోని 5 గుంటల స్థలాన్ని స్మశాన వాటిక(వైకుంఠదామం) కు దానం చేశారు. దీనికి సంబంధించి గ్రామస్తులు శుక్రవారం బోర్డును ఏర్పాటు చేసుకున్నారు. స్మశాన వాటికకు స్థలం దానం చేసిన డాక్టర్ పర్సా పట్టాభి రామారావు ను గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో రెడ్డిబోయిన శ్రీనివాస్, బోడ సెత్రాం, భూక్య మాన్‌సింగ్, తాండ్ర కార్తీక్, గొల్లమందల రాములు కాటయ్య, చిగురు రంగయ్య, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాపర్ వైరు తరలిస్తున్న వాహనం పట్టివేత



**కారేపల్లి, మే02(జనంసాక్షి) :** ఇటీవల ఉసిరికాయలపల్లి సోలార్ ప్లాంట్‌లో కాఫర్ వైరు చోరీ జరిగింది. ఈక్రమంలో చోరీకి గురైన కాపర్ వైరును ఖమ్మం తరలిస్తున్నారనే సమాచారంతో కారేపల్లి పోలీసులు వాహనాన్ని అదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనికి సంబంధించి విచారణ చేస్తున్న ఎస్సై ఎన్.రాజారాం తెలిపారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

**భద్రాచలం మే 02 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధి దారులకు శుక్రవారం చెక్కుల పంపిణీ చేశారు. లబ్ధిదారులు భద్రాచలం మండలానికి చెందిన పి లక్ష్మి రూ. 60,000, వెంకటాపురం మండలానికి చెందిన జాడి సుందరయ్య కు రూ. 35,000, వెంకటాపురం మండలం సోమచంద్రశేఖర్ కు రూ 16,000, రాజేంద్రప్రసాద్ రూ. 36,000, వాజేడు మండలం ఆదిలక్ష్మి రూ 7,000, చర్ల మండలం తాటి వెంకటేశ్వర్లు రూ. 22000, భద్రాచలం మండలం పవన్ కు 36,000 రూపాయల చెక్కులను వారికి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు , మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దొండ పంట భారీ నష్టంతో రైతు కుటుంబం తీవ్ర ఆవేదన



**కొండమల్లేపల్లి, మే 2 ( జనంసాక్షి ):** కొండమల్లేపల్లి మండలంలో శుక్రవారం కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులతో మండలంలోని అబ్బనబోని గూడెంలో అబ్బనమోని యాదయ్య అనే రైతుకు చెందిన దొండ పందిరి శుక్రవారం సాయంత్రం గాలి దుమారానికి పక్క పొలంలో ఉన్న యాపచెట్టు దొండ పందిరిపై కూలడంతోసర్ చెట్టు బరువు తట్టుకోలేక దొండ పందిరి మొత్తం ఒక్కసారిగా కుప్ప కూలింది. దొండ పందిరి రెండు నెలల క్రితమే కొత్తగా వేసి దొండ మొక్కలు తెచ్చిపెట్టి దొండతీగ పందిరి ఎక్కిందని ఇప్పటి వరకు ఒక్క క్రాప్ కూడా తీసుకొని పందిరిపై యాప చెట్టు కూలడంతో పందిరి పూర్తిగా కూలిపోయింది. దీంతో రైతు వంద శాతం నష్టపోయాడు. సుమారు పందిరికి ఇప్పటివరకు ఆరు లక్షలకు పైగానే పెట్టుబడి పెట్టాడని రైతు ఆవేదన వ్యక్తం చేసాడు. దిక్కుతోచని స్థితిలో రైతు కుటుంబం అప్పు తెచ్చి ఇబ్బందులు పడుతున్నామని ప్రభుత్వం కొంతైనా నష్టపరిహారం ఇవ్వాలని రైతు అబ్బనమోని యాదయ్య ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు.

# కౌలు బకాయిలు వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ

## చెల్లించకపోతే బహిరంగ వేలం - ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ బేల్ సింగ్



**కారేపల్లి, మే 02 (జనంసాక్షి) :** దేవదాయ శాఖ భూములకు సంబంధించి కౌలు బకాయిల వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసినట్లు దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ బేల్ సింగ్ అన్నారు. శుక్రవారం కారేపల్లి మండలం మాధారం గ్రామపంచాయతీ కార్యాలయంలో దేవదాయ సాగు భూముల వేలం పాటను ఈవో వేణుగోపాలాచార్యులు అధ్యక్షన నిర్వహించారు. ఈవేల పాటకు హాజరైన ఇన్‌స్పెక్టర్ బేల్ సింగ్ మాట్లాడుతూ కౌలు చెల్లించకుండా ఉన్న బకాయి పద్ద వాటిని ఈనెల 5వరకు స్పెషల్ డ్రైవ్ వసూళ్ల చేయటం జరుగుతుందని, అప్పటి వసూళ్లు కాని భూముల పాత కౌలు రద్దు చేసి కొత్తగా బహిరంగ వేలం వేయటం జరుగుతుందన్నారు.దేవదాయ భూములను కౌలుకు తీసుకున్న రైతులు తప్పని సరిగా ప్రతి ఏటా కౌలు చెల్లించాలన్నారు. కారేపల్లి మండల పరిధిలో పర్సా అనంతరామయ్య ధర్మసంస్థ ఇల్లందుటౌన్ అనుబంధ దేవాలయాలైన ఇల్లందులోని శ్రీ విశ్వేశ్వరస్వామి ఆలయం, గేటుకారేపల్లిలో శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయాల క్రింద పట్టా భూములు ఉన్నాయన్నారు. 2025-26, 2026-27, 2027-28 సంవత్సరాల కౌలుకు సంబంధించి ఈనెల 6వ తేదిన ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద వేలం పాట ఉంటుందని తెలిపారు. ఆసక్తికల రైతులురూ.2వేలు ధరావత్తు చెల్లించి పాటల పాల్గనవచ్చాన్నారు. శుక్రవారం మాధారం లో నిర్వహించిన వేలం పాటను ఈనెల 6వ తేదికి వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ సిబ్బంది తోటకూరి వెంకటేశ్వర్లు, పర్సా సాయి లలిత్, శ్రీకాంత్ రెడ్డి, గణితి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీకొని వ్యక్తి మృతి

**కొండమల్లేపల్లి, మే 2 ( జనంసాక్షి ) :**



కారు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పీ.ఏ పల్లి మండలం మేడారం గ్రామానికి చెందిన చెనమోని సత్యం (55) తన ద్విచక్ర వాహనంపై చేపల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. తన వ్యక్తిగత పని నిమిత్తం కొండమల్లేపల్లికి వచ్చి తన ద్విచక్ర వాహనంపై సొంత గ్రామానికి వెళుతుండగా చిన్న అడిశర్లపల్లి గ్రామ సమీపంలోని సంజీవని ట్రస్ట్ ఎదురుగా వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో చెన్నమోని సత్యం అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య అంజమ్మ, కుమారుడు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలి%శీ%చారు. భార్య అంజమ్మ ఫిర్యాదు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.



**పది ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన భూతం స్పందన కు పదివేల నగదు బహుమతి**

పి.ఏ.పల్లి,మే 02(జనంసాక్షి)

ఇటీవల పదో తరగతి ఫలితాలు వెల్లడించగా నల్గొండ జిల్లా గుడిపల్లి మండలంలో పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచి 484 అత్యధిక మార్కులతో భూతం స్పందన ఉత్తీర్ణత సాధించారు.గుడిపల్లి గ్రామానికి చెందిన భూతం స్పందన నిరుపేద కుటుంబం కావడంతో ఈ విషయం తెలుసుకున్న సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి విద్యా కానుక ప్రోత్సాహకంగా పదివేల రూపాయల నగదును బహుమతిగా అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి కృషి, పట్టుదలతో చదివి మండల టాపర్ గా నిలవడంతో గుడిపల్లి గ్రామస్తులు స్పందనను అభినందించారు.ఈ సందర్భంగా గోలి గిరి మాట్లాడుతూ గుడిపల్లి మండల కేంద్రంలో జడ్.పి.హెచ్. ఎస్ పాఠశాలలో పదవ తరగతిలో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం ఉపాధ్యాయుల కృషి చాల ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి ఎంఈఓ సముద్రాల శ్రీనివాస్,ఉపాధ్యాయులు చాట్ల వెంకటయ్య,సి ఆర్ పి కరుణ,అర్వపల్లి నరసింహ,దేవరకొండ మార్కెట్ డైరెక్టర్ భూతం సైదులు,శ్యామ్,రాంబాబు,ఈశ్వర్ బక్కమ్మ, విద్యార్థులు తదితరులు ఉన్నారు.





# మృతుని కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

రామన్నపేట, మే 2 (జనంసాక్షి):

మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన నల్ల పాపయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మృతుని కుటుంబానికి 25 కేజీల బియ్యం 14 రకాల నిత్యవసర సరుకులను అందజేయడం జరిగిందని ఫౌండేషన్ మహిళా సభ్యురాలు తాందారి మల్లిక తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ..మనం తినే అన్నం ముద్దలో ఒక మెతుకు పేదవారికి సహాయం అంటూ మొదలై,మానవత్వం కలిగిన 950 సైన్యం ఒక వేదికపైకి వచ్చి, కష్టపడి సంపాదించిన డబ్బుల్లో పేదవారి మూడు పొయ్యి రాళ్ల మీదా నాలుగు మెతుకులు ఉడికించాలనే లక్ష్యంతో ప్రతి నెల కొంత సహాయం పంపుతూ,గత 60 నెలలో సుమారుగా 50లక్షలతో 5000o కుటుంబాలకు 50/25 %ెన్త్ర% బియ్యం%ఁ%14 రకాల సరుకులు అందజేయడంలో ప్రత్యక్షంగా పరోక్షంగా వెన్నంటే నిలబడిన ప్రతి ఆపద్బాంధవుడికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్ల శ్రీనివాస్ , నాగమ్మ , బోడ సైదులు , చింత ముత్తమ్మ , దేవేందర్ , నరసింహ , కవిత , యశోద తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని పాత ఊరులో శుక్రవారం బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురువడంతో పాత ఊరులోని ప్రధాన రహదారిపై దర్గాలో ఉన్న చాలా ఏండ్ల భారీ వృక్షం కూలిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. రోడ్డుపై ఉన్న మహా వృక్షం కూలిపోవడంతో చాలా సేపు రహదారిలో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మహావృక్షం చుట్టూ నివాసగృహాలు ఉన్నప్పటికీ అదృష్టవశాత్తు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు.

**జనంసాక్షి @ కొండమల్లేపల్లి.**





# భద్రాద్రిలో ఆది శంకర జయంతి వేడుకలు

**భద్రాచలం మే 02 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైశాఖ శుద్ధ పంచమి జగద్గురు ఆదిశంకరాచార్య స్వామి వారి జయంతి వేడుకలు భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. రామానుజ జయంతి కలసి రావడంతో ఉభయ స్వామి వార్ల జయంతులను సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్జల రవికుమార్ శర్మ ప్రసంగిస్తూ ఆది శంకర, రామానుజ స్వామి వారులు భారత సమాజానికి అనేక సేవలు అందించారని తెలియజేస్తూ ఉభయ స్వామి వార్లకు నమస్సుమాంజలి లు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పురోహిత సంఘం ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ శర్మ, పురోహిత ప్రముఖులు ఎం.వి శ్రీనివాస్, ఇంగువ రామకృష్ణ శాస్త్రి, కలకోట శ్రీనివాసాచార్యులు, ఆర్వి శ్రీనివాస్ శర్మ, ఎస్ రాజేశ్వర శర్మ, ఆర్ కళ్యాణ్ రామ్ శర్మ, ఆరవెల్లి జగన్నాధా చార్యులు, శలాక లక్ష్మీనరసింహ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టా క్టర్ పట్టివేత

**కనగల్లు, మే 2 (జనంసాక్షి)**

మండలంలోని బుడమర్లపల్లి ఇసుక డంపింగ్ నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పోలీసులు కాప్ కాచి పట్టుకున్నారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ తో పాటు యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి విష్ణు వెల్లడించారు. మండలంలో ప్రభుత్వం గుర్తించిన ఇసుక డంపింగులు కాకుండా మరే విధమైన ఇసుకను అక్రమంగా తరలించినట్లయితే పట్టుబడిన ఇసుక ట్రాక్టర్ల ను సీజ్ చేయడమే కాకుండా యజమానులపై కేసులు నమోదు చేయడం తో పాటు,వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# కాంటా వేసిన ధాన్యాన్ని వెంటనే తరలించేందుకు చర్యలు : డి ఆర్ డి ఓ అప్పారావు

**పెన్ పహాడ్ మే 02 (జనంసాక్షి) :**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని వెంటనే అలాట్మెంట్ చేసిన మిల్లులకు తరలించేందుకు చర్యలు చేపట్టినట్లు సూర్యాపేట జిల్లా డిఆర్డిఓ వీవి అప్పారావు తెలిపారు శుక్రవారం మండల పరిధిలోని మహ్మదాపురం గ్రామంలో సెర్ప్ ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి పుస్తక నిర్వహణను తనిఖీ చేసి మాట్లాడారు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా ధాన్యం కొనుగోలు చేయాలనీ అకాల వర్షాలకు దాన్యం తడిసిపోకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు, సిబ్బందికి, కమిటీ సభ్యులకు సూచనలు అందించారు కొనుగోలు చేసిన ధాన్యన్ని వెంటనే అలాట్మెంట్ చేసిన మిల్లులకు పంపి ట్రక్ షిట్ తీసుకొని ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుల ఖాతాలో 48 గంటల్లో డబ్బులు పడేలాగా చూడాలని కమిటీ సభ్యులకు తెలిపారు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించిన రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు అనంతరం గ్రామంలో నర్సరీ,



అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, నర్సరీలో తాటి ఈత మొక్కలతో పాటు క్యాస్వాల్టి రీప్లేస్మెంట్ లో భాగంగా ప్రైమరీ బెడ్ లో నారుతోపాటు బొప్పాయి, మునగ విత్తనాలను నాటాలని సూచించారు మండల కేంద్రంలోని సెర్ప్ కార్యాలయం లో సెర్ప్ సిబ్బంది, ఉపాధి హామీ స్త్రీనిధి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జె వెంకటేశ్వరరావు స్త్రీనిధి ఆర్ ఎం జ్యోతి, ఏవో అనిల్ కుమార్ ఏపీఎం అజయ్ నాయక్ ఏపీఓ రవి ఈసీ మహేష్,విఓఏ విజయ, కమిటీ సభ్యులు రజిని, ఇందిరమ్మ, సుశీల, సీసీ పద్మావతి, ఆశ, స్వరూప,లత,సరోజ, సునీత, రమణ తదితరులు పాల్గొన్నారు....

# పేదింట్లో మెరిసిన విద్యా కుసుమం..!

- ప్రభుత్వ పాఠశాలలో చదివి మండల టాపరుగా నిలిచిన పులకరం శ్రీకాంత్..
- శ్రీకాంత్‌కు అభినందనలు తెలిపిన గ్రామ ప్రజలు..



**కనగల్లు, మే 2 (జనంసాక్షి) :** కోచింగ్ లేదు, గైడు లేరు, కన్న తల్లిదండ్రులు నిరక్ష రాసులు, కూలీ పనులు చేసి వచ్చిన కూలీ డబ్బులతో కడుపు నింపుకొని జీవనం కొనసాగిస్తున్న ఆ నిరుపేద కుటుంబం లో మెరిసింది ఓ విద్యా కుసుమం. మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన పులకరం గిరిబాబు-భాగ్యమ్మల రెండవ కుమారుడు పులకరం శ్రీకాంత్ ఇతని విద్యాభ్యాసం ప్రారంభమే ప్రభుత్వ పాఠశాలలో కొనసాగడం మొదలయ్యింది. బాల్య దశలో అంగన్వాడీ కేంద్రంలో, 1 వ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు పొనుగోడు ప్రాథమిక పాఠశాలలో, 8 వతరగతి నుంచి పదవ తరగతి వరకు కురంపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించాడు. ఇతను ప్రతి తరగతిలో ఉపాధ్యాయులు బోధించిన ప్రతి పాఠమును క్రమశిక్షణ, పట్టుదలతో ప్రణాళిక ప్రకారం చదవడంలో గాని, రాయడంలో గాని లక్ష్యాని ముందు ఉంచుకొని, ప్రతి తరగతిలో అందరి విద్యార్థుల కంటే మంచి ఫలితాలతో ముందు ఉండేవాడని అతనికి విద్యను బోధించిన ఉపాధ్యాయులు చెపుతున్నారు. పై తరగతులలో కూడా మంచి ఫలితాలు సాధిస్తాడని మాకు అతనిపై ఎంతో నమ్మకం ఉందని ఉపాధ్యాయుల విశ్వాసం. ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి మార్కులు సాధించి, మండల టాపర్ గా నిలిచిన శ్రీకాంత్,ను గురువులు, గ్రామ ప్రజలు, బంధువులు, తోటి స్నేహితులు అభినందించారు.

**అమ్మానాన్నల కష్టాలు మదిలో ఉండేవి..!!!**

పుల్కరం శ్రీకాంత్ మాటలలో మాకు పెద్దగా భూములు లేవు, ఇల్లు కూడా అంతంత మాత్రంగానే ఉంది, మా అమ్మానాన్నలు నాకు ఊహ వచ్చిన దగ్గరి నుంచి నన్ను మా అన్నని తాత నానమ్మల దగ్గర వదిలి సుదూర ప్రాంతాలకు చెరుకు కొట్టడానికి వెళ్లేవారని అక్కడ పనులు ముగియగానే మరికొన్ని రోజులు ఇతర ప్రాంతాలకు వలస కూలీలు గా వెళ్లి వచ్చిన కూలి డబ్బులతో కుటుంబ అవసరాలు తీర్చడంతో పాటు, మాకు కావలసిన పుస్తకాలను కొనిచ్చి బడికి పంపేవారని అమ్మానాన్నల కష్టాలు మదిలో తరచు మెదులు తుండేవని ఎలాగైనా చదువులో అందరికంటే ముందుండి ఎక్కువ మార్కులు సంపాదించుకోవాలనే సంకల్పంతో చదువుకున్నాని నేను కష్టపడి చదివి రాసిన పది పరీక్ష ఫలితాలలో మంచి మార్పులు వచ్చినందుకు సంతోషంగా ఉందని నన్ను వెన్ను తట్టి ప్రోత్సహించిన గురువులకు రుణపడి ఉంటాని శ్రీకాంత్ అన్నారు.

## పరామర్శ

**సత్యనారాయణ ను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**



**పి.ఏ.పల్లి/గుడిపల్లి,మే 02 (జనంసాక్షి):** గుడిపల్లి మండలం రాయినిపాలెం గ్రామానికి చెందిన కొప్పెర సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ లోని పల్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.శుక్రవారం సత్యనారాయణ ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు**



**భద్రాచలం మే 02 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ది దారులకు చెక్కుల పంపిణీ చేశారు. లబ్ధిదారులు భద్రాచలం మండలానికి చెందిన పి లక్ష్మి రూ. 60,000, వెంకటాపురం మండలానికి చెందిన జాడి సుందరయ్య కు 35,000 రూపాయిల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు , మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్‌రోడ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి



**చౌటుప్పల్, మే 2 (జనంసాక్షి):** చౌటుప్పల్ మండలంలో సర్వీస్‌రోడ్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్ కోరారు. శు క్రవారం జరిగిన బీజేపీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపల్ పరిధి, రూరల్ మండలంలో నేషనల్- హైవే సర్వీసు రోడ్లు, అర్ధాంతరంగా ఆగిపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా చౌటుప్పల పట్టణంలో సర్వీసు రోడ్లలకు కావలసిన భూమికి నష్టపరిహారం ఇచ్చిన రొడ్ల నిర్మాణం జరగడం లేదన్నారు. సర్వీస్ రోడ్లపై అక్రమ కట్టడాలకు పర్మీషన్ ఇచ్చిన అధికారు లపై చర్యలు తీసుకోవాలని, లేదా అక్రమ కట్టడాలను కూల్చివేయాలని ఆయన డిమాండ్ చేశారు. వాస్తవ కొలతల ప్రకారం సర్వేసు రోడ్లు, బ్రిడ్జి నిర్మాణం జరగాలని, అక్రమ కట్టడాలను కూల్చివేయాలని అన్నారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రమనగోని శంకర్, మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, కదారి కల్పన, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, మునగాల తిరుపతిరెడ్డి ,కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ, అమృతం దశరథ, కంచర్ల వెంకట్ రెడ్డి, ఉష్కాగుల నాగరాజు ,పి.నాగరాజు, పోలోజు శ్రీధర్ బాబు, వనం ధనంజయ, రిక్కల సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**భువనగిరి టౌన్, మే 2 (జనంసాక్షి)** భువనగిరి పట్టణ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నుండి చనిపోయిన ఫోటోగ్రాఫర్ అవధూత మధు కుటుంబానికి 13600 రూపాయలు అందజేసిన పట్టణ అధ్యక్షులు రావుల నాగరాజు, ప్రధాన కార్యదర్శి మాటూరి నరసింహ, కోశాధికారి కొత్త నగేష్, పట్టణ గౌరవ సలహాదారులు దిడ్డికాడి రాము, వల్లంశెట్టి సతీష్,సభ్యులు జనిగల ఆనంద్, పెంట బాలరాజు , నాగు నరేష్, తదితరులు పాల్గొన్నారు .

# మండలంలో ప్రమాదకరంగా ఉన్న రోడ్లను గాలికి వదిలేసిన అధికారులు

**o మండలంలో ఆర్ అండ్ బి అధికారులు ఉన్నారా**

**o సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు**

**భూదాన్ పోచంపల్లి, మే 2 (జనంసాక్షి):** భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని శివారెడ్డి గూడెం గ్రామం నుండి ఇంద్రియాల కు వెళ్లే ప్రధాన రహదారి లో శివారెడ్డి గూడెం గ్రామ శివారులో రోడ్డు మధ్యన చాలా ప్రమాదకరంగా రోడ్డుకు రంధ్రం పడి ఉన్నదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు అన్నారు. శుక్రవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శివారెడ్డి గూడెం గ్రామంలో రోడ్లను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ఇరు గ్రామాల ప్రజలు ఆ దారి వెంటనే ప్రయాణం కొనసాగిస్తుంటారని అధికారుల నిర్లక్ష్యం వల్ల రోడ్లపై గుంతలు చాలా ప్రమాదకంగా మారి ప్రాణాలు పోయే పరిస్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు మధ్యలో చాలా ప్రమాదకరంగా ఉన్న గుంతను సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని సుమారు రోడ్డు మధ్యలో గుంత ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా సంబంధిత అధికారులు చూచి చూడనట్టు వదిలేసారని ఆ రోడ్డులో ప్రమాదకర గుంత ఉందని ప్రయాణికులకు తెలియడం కోసం గ్రామస్తులే ఆ గుంతలో ఒక కర్రను ఏర్పాటు చేసి ప్రమాద సూచిక కనపడే విధంగా ఏర్పాటు చేశారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతను వెంటనే పూర్తిచేయాలని ప్రయాణకులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా కూడా కొన్ని గ్రామాలకు వెళ్లే ప్రధాన దారులలో చాలా చోట్ల రోడ్డు ప్రమాదకరంగా ఉన్న వాటిని పట్టించుకునే వారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు



స్పందించి ప్రమాదకరంగా ఉన్న రోడ్డుల మరమ్మత్తులను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి వారాల మల్లారెడ్డి, నాయకులు వీరారెడ్డి, వెంకటేశం, లక్ష్మీనరసింహారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితా విడుదల

**చంద్రుగొండ, మే 2 (జనంసాక్షి):**
చంద్రుగొండ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల అర్హుల జాబితాను విడుదల చేశారు. స్థానిక పంచాయతీలలో జాబితాను డిస్ప్లే చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బయ్యారపు అశోక్ విలేకరులతో మాట్లాడుతూ మండలంలో మొత్తం 677 మంది అర్హులుగా మొదటి జాబితాలో గుర్తించి విడుదల చేసినట్టు తెలిపారు. మొత్తం 735 అర్హులను గుర్తించుగా వాటిలో 58 మందిని మొదటి జాబితాలో నుంచి తొలగించారు. మండల వ్యాప్తంగా మొత్తం ఇందిరమెల్ల అర్హులను 3714 మంది గా గుర్తించారు. పైలెట్ ప్రాజెక్టుగా



బెండలపాడు పంచాయతీని ఎంపిక చేసి 307 ఇళ్లను ఇప్పటికే ప్రారంభించామని ప్రస్తుతం మొదటి జాబితాలో ప్రదర్శించబడిన లబ్ధిదారులు త్వరలో ఇండ్లకు శంకుస్థాపనలు జరగనున్నట్లు తెలిపారు. అర్హులైన మిగిలిన వారికి రెండవ మూడవ నాలుగు జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని ఎవరు అధైర్య పడవద్దని తెలిపారు . దళారులను నమ్మి మోసపోవద్దని ఎవరైనా డబ్బులు తీసుకొని ఇల్లు ఇస్తామన్న వారి మాటలు నమ్మవద్దన్నారు అటువంటి వారి వివరాలు తమకు తెలియజేస్తే తెలియజేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు.

## ఆశ వర్కర్లపై ఏఎన్ఎంల అజమాయిషి

**దమ్మపేట మే 2 (జనంసాక్షి):**
దమ్మపేట మండల పిహెచ్సి పరిధిలోని కొందరి ఆశా వర్కర్లు హీనమైన జీవితాన్ని గడుపుతున్నారు.కొందరు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లను లోకువగా చూస్తూ తమ వ్యక్తిగత పనులకు ఆశ వర్కర్లను వాడుకుంటున్నారు. నిత్యం ఆశ వర్కర్లు ఆయా గ్రామ పంచాయతీలలో సంచరిస్తూ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు ఉన్న ఆరోగ్య సమస్యలను తెలుసుకున ప్రజలకు తగు సలహాలు సూచనలు ఇస్తూ ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడుతుంటారు దమ్మపేట మండలంలోని కొందరు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లను తమ ఇళ్లల్లో పనిమనుషుల వలె చూస్తూ వారితో వెట్టిచాకిరి చేయించుకుంటూ ఆశ వర్కర్లను తమ తోటి ఉద్యోగస్తులే అని గుర్తించక కొందరు ఏఎన్ఎంలు ఇష్టారాజ్యంగా ఆశ వర్కర్ల శ్రమను ప్రజా ఆరోగ్యం దృష్ట్యా చూడక తమ సొంత అవసరాలపై వారి శ్రమను ఏఎన్ఎంలు దోచుకుంటున్నారు.ఆశ వర్కర్లను చిన్నచూపు చూస్తూ పై అధికారులకు తెలిపితే వారి ఉద్యోగాలు పోయే విధంగా చేస్తామని ఆశ వర్కర్లను బెదిరిస్తూ కొందరు ఏఎన్ఎంలు తమ పబ్బం గడుపుకుంటున్నారు.ఇకనైనా ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని సమగ్ర విచారణ జరిపి ఆశ వర్కర్లు సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.





## ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి

**మణుగూరు, మే 02 (జనంసాక్షి):**
ఆదిశంకరాచార్యుల జీవితం ఆయన బోధనలు ఎప్పటికీ మరువలేనివి అని శ్రీశ్రీశ్రీ అనంత సద్గురు ఆత్మబోధామృత గాయత్రీ జ్ఞానపీఠం వ్యవస్థాపకులు దయానిధి అక్కినేపల్లి వసంతాచార్యులు అన్నారు. శుక్రవారం మణుగూరు, గుట్టమల్లారం, జయశంకర్ నగర్ కాలనీ నందు జ్ఞానపీఠం లో ఆది శంకర చార్యుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శంకరాచార్యులు 8వ శతాబ్దంలో హిందూమతంలో అద్వైత వేదాంతం ఆయన తత్వవేత్త ఆయన హిందూ మతం వేదాలను తిరిగి పునరుద్ధరించారు. గురుపూజోత్సవ కార్యక్రమాలు, సత్సంగ, గీతా పారాయణం, సౌందర్యలహరి పారాయణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కినేపల్లి ప్రదీప్ శాస్త్రి, కళ్యాణ్ శాస్త్రి, శ్రీనివాస్ శాస్త్రి, యోగ గురువులు పూజారులు భక్తులు, శిష్య బృందం, మహిళలు పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామపంచాయితీ భవన్ నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలి

### పంచాయతీలోని సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ. కొండ కౌశిక్ బీఎస్పీ

**చర్ల జనంసాక్షి**
మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని రెవిన్యూ అధికారులను బీఎస్పీ పార్టీ చర్ల మండల అధ్యక్షుడు కొండా కౌశిక్ డిమాండ్ చేశారు. ఆ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు గా పరిపాలన



వెలగబెట్టినప్పటికీ పంచాయతీలోని సమస్యలు పరిష్కరించడంలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కనీసం పంచాయతీ కార్యాలయానికి ప్రభుత్వ భూమిని కాటాయించలేని అసమర్థులుగా ప్రజల ముందు కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు ఉన్నారని తెలిపారు. కొత్తపల్లి పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమి ఉన్నదని తక్షణమే ప్రజల అవసరాల రిత్యా పరిపాలన అవసరాల రిత్యా ఆ ప్రభుత్వ భూమిని గుర్తించి పంచాయతీ కార్యాలయానికి కేటాయించాలని డిమాండ్ చేశారు.లేనియెడల బహుజన్ సమాజ్ పార్టీ నుండి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కొత్తపల్లి పంచాయతీ ప్రజలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని బహుజన సమాజ్ పార్టీకి ఆ పంచాయతీలో అధికారం ఇస్తే ఖచ్చితంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఎస్పీ పని చేస్తుందని పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి బిఎస్పి కృషి చేస్తుందని అన్నారు. బహుజన జాతులైన ఎస్సీ, ఎస్టీ బీసీలు ఐక్యం కావాలని తద్వారా బహుజన రాజ్యాధికారం తెలుసుకోవాలని అందుకోసమని బీఎస్పీని ప్రజలు ఆదరించాలని పత్రికా ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.

## కోడుమూరు పాఠశాలలో వేసవి క్రీడలు ప్రారంభం

### ప్రారంభించిన ప్రధానోపాధ్యాయులు జగదీష్ కుమార్



**చింతకాని , మే 02 (జనంసాక్షి)**
చింతకాని మండల పరిధిలోగల కొదుమూరు జడ్పీ హెచ్ఎస్ పాఠశాలకు హ్యాండ్ బాల్ క్యాంప్ ఎంపిక చేశారని జిల్లా యువజన క్రీడల అధికారి సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్ కుమార్ వ్యాయామ పిడి కృష్ణయ్య తెలిపారు గతంలో ఎన్నడూ లేని విధంగా వేసవి క్రీడా శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఇటువంటి వేసవి క్రీడ శిక్షణ శిబిరాలు ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం కొదుమూరు పాఠశాల ఖమ్మంలో పాండురంగాపురం పాఠశాల ఎంపిక చేయడం జరిగిందన్నారు ప్రతి సంవత్సరం ఈ వేసవి క్రీడలు యధావిధిగా జరుగుతాయని ఖమ్మం జిల్లా యువజన క్రీడల అధికారి తెలిపారు అని ఉపాధ్యాయులు అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు 50 మంది అటెండర్ కృష్ణ రమేష్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపాడు మండలం తహశీల్దార్ గా బాధ్యతలు పి. శ్రీనివాస్

**గుర్రంపోడు: మే 02 (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా గుర్రంపొడు మండలం తహశీల్దార్ పి. శ్రీనివాస్ శుక్రవారము బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన జి.కిరణ్ కుమార్ ఫిబ్రవరిలో సస్పెండ్ కావడంతో అప్పటి నుంచి తహశీల్దార్



పోస్ట్ ఖాళీగా ఉంది. ఇంచార్జీ తహశీల్దా గా డిప్యూటీ తహశీల్దార్ మహ్మద్ ఫరీదుద్దీన్ అదనపు బాధ్యతలు నిర్వహించారు.ఆయన స్థానంలో నల్లగొండ తహశీల్దార్ గా విధుల నిర్వహిస్తున్న పి.శ్రీనివాస్ బదిలీ పై వచ్చారు. ఆయనకు మండల సర్వేయర్ రాంనర్సయ్య, ఆర్ఎస్ఐ హకీం, ఏఎస్ సాలయ్య, జూనియర్ అసిస్టెంట్లు సందీప్, వెంకటకృష్ణ, గోవర్ధన్, యాదగిరి, రామకృష్ణ, శ్రీనివాస్, రాంరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్లు నరేష్, శివ మరియు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి దేవరకొండ రూరల్ నూతన అధ్యక్షులుగా నేనావత్ రాము నాయక్

**దేవరకొండ, మే 02 (జనంసాక్షి)**
భారతీయ జనతా పార్టీ దేవరకొండ రూరల్ మండలం నూతన అధ్యక్షులుగా నేనావత్ రాము నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా రాము నాయక్ మాట్లాడుతూ తన అధ్యక్ష పదవికి సహకరించిన జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, చెన్నమోని రాములు,గిరిజన మోర్చా



అధ్యక్షులు జరుపుల కళ్యాణ్ నాయక్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్, కర్నాటి సురేష్, బెజవాడ శేఖర్ అంకురి నరసింహ, ఏటి కృష్ణ, వినోద్ రాథోడ్, గుండాల అంజయ్య,అంజి నాయక్,రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికై కృషి చేస్తానని,పార్టీ గెలుపుకై పని చేస్తానని తెలిపారు.

## డీలక్స్ బస్సులలో ప్రయాణికులకు టికెట్ పై 10 శాతం రాయితీ

దేవరకొండ, మే 02 (జనంసాక్షి)
దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో దేవరకొండ నుంచి హైదరాబాద్ నడుస్తున్న డీలక్స్ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు టికెట్ మీద 10 శాతం రాయితీ సౌకర్యం కల్పించినట్లు అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు శుక్రవారం తెలిపారు. ఈ రాయితీ సౌకర్యం




డీలక్స్ బస్సుల్లో మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని చేరువ చేసేందుకు ఈ బంపర్ ఆఫర్ ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. ఈ బస్సుల్లో మహాలక్ష్మి స్కీం వర్తించదని అన్నారు. డిపో పరిధిలోని ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఛార్జీలో 10% రాయితీ పొందాలని సూచించారు. ప్రయాణికులు డీలక్స్ బస్సులను ఆదరించాలని కోరారు. అదేవిధంగా 20 రోజుల ఛార్జీ ముందుగా చెల్లించి 30 రోజులు ప్రయాణించే సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికుల ఆదరణ మేరకు త్వరలో మరిన్ని డీలక్స్ బస్సులు పెంచేందుకు కృషి చేస్తామన్నారు.

## శ్రీ భద్రకాళి దేవిగా రేణుక ఎల్లమ్మ అమ్మవారు భక్తులకు దర్శనం..

**కనగల్లు, మే 2 (జనంసాక్షి)**



వైశాఖ మాసం పంచమి శుక్రవారం రోజున ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారు శ్రీ భద్రకాళీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు నాగోజు మల్లాచారి అమ్మవారిని సర్వ సుందరంగా అలంకరణ చేసి నిత్య పాత:కాల కుంకుమ పూజలు, దేవి ఖడ్గ మాల నామావళి విధానంతో కార్యక్రమం జరిపించారు. అమ్మవారు భద్రకాళీ దేవి అలంకారంలో కనిపించడంతో భక్తులు ప్రత్యేక పూజలు చేసి కానుకలను సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. అమ్మ దయ ఉంటే మనసులో కోరుకున్నది జరుగుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం.

## కల్లూరు మండల లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఇందోజు రమేష్





**కల్లూరు మే 02 (జనంసాక్షి)**

కల్లూరు మండలం నూతన లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా ఇందోజు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ చలువాది. నగేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో కల్లూరు మండలం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఇందోజు రమేష్, సెక్రటరీ కిన్నెర. ఆనందరావు, ట్రెజరర్ దారా శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ రాయల మురళీధర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నూతనంగా ఎన్నికైన మండల కమిటీనీ దుశ్యాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన కమిటీ సేవా దృక్పథంతో అనేక కార్యక్రమాలు చేయాలని ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సీనియర్ నాయకులు సూచించారు. లయన్స్ క్లబ్ సేవలు సేవా దృక్పథంతో కొనసాగుతాయని వారి సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగుల నారాయణరావు, రాయల నాగేశ్వరరావు, చారుగుండ్ల. అచ్యుతరావు, గులివెందుల. అప్పలనాయుడు, గుర్రం. చిన్న శీను ,అనుమోలు. వెంకటేశ్వరరావు, దారా శ్రీనివాసరావు, పసుమర్తి రాంబాబు, అనుమోలు. మురళి, అనుమోలు. శ్రీనివాసరావు కొప్పరపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మాకు ఇవ్వాలి

**ఆళ్లపల్లి మే 02 (జనంసాక్షి)**

ఇందిరమ్మ ఇల్లులు మాకు ఇవ్వాలి అని మండల పరిధిలోని మర్కోడు గ్రామ మహిళలు డిమాండ్ చేస్తున్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా నాయకులు, కార్యకర్తలు కి ఇవ్వడం సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లులు లేకుండా రేకులు వేసుకొని భర్త చనిపోవడంతో ఒంటరిగా ఉంటున్నానమని కీసర వెంకటమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బూరుగడ్డ రజిత, ముదిగొండ సరోజన ,తాటికొండ దేవి ,వగలబోయిన అశ్విని, ఈశ్వరోజు ఉపేంద్ర ,కీసర నరసమ్మ ,దొడ్డి భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన నరేందర్



**కొండమల్లేపల్లి, మే 2 (జనంసాక్షి) :** కొండమల్లేపల్లి నూతన తహసిల్దార్ గా ఎం. నరేందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మునుగోడు నుండి బదిలీపై కొండమల్లేపల్లికి వచ్చారు. అంతకుముందు తహసీల్దార్ గా పనిచేసిన ఎండి అన్వర్ హుస్సేన్ బదిలీపై అడవిదేవులపల్లికి వెళ్లారు. తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం. నరేందర్ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సైతం విధి నిర్వహణలో బాధ్యతగా పనిచేయాలని వారు సూచించారు. నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఎం. నరేందర్ ను డిటి ప్రశాంత్ కార్యాలయ సిబ్బందితో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన తహసీల్దార్ ను ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## వేసవి స్పోర్ట్స్ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**చిత్తలూరి వెంకట్రావు నరసమ్మ.. ప్రధానోపాధ్యాయులు**



**తుంగతుర్తి మే 2 (జనంసాక్షి)**

స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడల శిక్షణ శిబిరాన్ని విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరీ వెంకట్రామ నరసమ్మ శుక్రవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో కబడ్డీ క్రీడాకారుడు శిక్షణ శిబిరం డైరెక్టర్ చిటిపాక మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత శిక్షణ శిబిరాన్ని స్థానికలతో కలిసి వెంకట రామనరసమ్మ ప్రారంభించి మాట్లాడారు. క్రీడలకు, ఉద్యోగాలకు నిలయమైన వెంపటి గ్రామంలో జిల్లాలోనే ఏ గ్రామంలో నిర్వహించనీ విధంగా మన గ్రామంలో పేద విద్యార్థులకు నిర్వహించే ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డైరెక్టర్ చిటుపాక మహేష్ మాట్లాడుతూ... పిల్లలకు వేసవి శిక్షణ శిబిరంలో ఖో-ఖో,వాలీబాల్, కబడ్డీ, రన్నింగ్, క్రీడలలో శిక్షణ ఇస్తారనీ అన్నారు. ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 7 గంటల వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. పిల్లలను ఉత్తమ క్రీడాకారులుగా తయారు చేయడానికి వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమ పిల్లలను చరవాణి, చెడు వ్యసనాల వైపు వెళ్ళకుండా, క్రీడలపై ఆసక్తి కల్పించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.

## కులగణన చేయడం చారిత్రిక నిర్ణయం

**ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం**



**బూర్గంపహాడ్ మే 02 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన తీసుకున్న చారిత్రాత్మక జనగణలలో కులగణన చేయడం చారిత్రాత్మకమైన నిర్ణయమని, 78 సంవత్సరాల నిరీక్షణలో చరిత్ర లో నిలిచిపోయే నిర్ణయం తీసుకున్న బీసీ బిడ్డ మొట్టమొదటి ప్రధాని నరేంద్ర మోడీ కి దేశంలో ఉన్న బీసీల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. బూర్గంపహాడ్ మండలం సారపాక పార్టీ కార్యాలయంలో బిజెపి ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి శుక్రవారం ఘనంగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కన్నెదారి వరప్రసాద్, జిల్లా నాయకులు బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, బాలు నాయక్, చుక్కపల్లి బాలాజీ, కేసాగని శ్రీనివాస్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు భూక్య వెంకట్, బాణోత్ వెంకటేష్, దుప్పటి సురేష్, మండల నాయకులు కోడెబోయిన రవి పటేల్, బిజ్జం వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కులగనన చేయాలని నిర్ణయించడం చారిత్రాత్మకం

**నారాయణదాసు నాగరాజు.. బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు..**



**తుంగతుర్తి మే 2(జనం సాక్షి)**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన గణన తో పాటు కుల గణన చేయాలని నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకం అని బిజెపి తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు అన్నారు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ. తెలంగాణ లో కులగణన దేశానికి ఆదర్శమని పేర్కొన్నారు, నరేంద్రమోది ప్రభుత్వం సమాజం దేశ హితాల పట్ల నిబద్దతని చూపుతుందని అన్నారు, గతంలో ఆర్థికంగా బలహీన వర్గాలకు 10శాతం రిజర్వేషన్ ప్రవేశపెట్టి సమాజంలో ఏ విభాగానికి ఇబ్బంది కలగకుండా న్యాయంగా అమలుచేసినట్టు గానే ఇప్పుడు కూడా సమగ్ర అభివృద్ధి పట్ల కట్టుబాటుగా ఉంది అన్నారు,తొలిసారిగా నిజమైన జనగణన తో పాటు కుల గణన జరుగుతుంది అన్నారు, కాంగ్రెస్ మరియు అలయన్స్ భాగస్వాములు కులగననను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకి మాత్రమే వాడుకుంటు న్నారు అని ఏద్దేవా చేసారు సమాజంలో ఐక్యతకి భంగం కలగకుండా పారదర్శకంగా కులగననను జన గణన లలో భాగంగా నిర్వహించడం ఆవష్యకమని అన్నారు, కులగణ న నిర్ణయం పట్ల ప్రధానమంత్రి నరేంద్రమోడీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## భూ సమస్యలు తీర్చడానికే.. భూ భారతి చట్టం..

**పాలకుర్తి శ్రీకాంత్... సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్**

**తుంగతుర్తి మే 2(జనంసాక్షి)**

రైతుల భూ సమస్యలు తీర్చడానికే రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన భూభారతి చట్టం తీసుకొచ్చిందని సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం నాగారం మండల పరిధిలోని ఢీకొత్తపల్లి గ్రామంలో భూభారతి చట్టంపై కళాజాత ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమల్లోకి వచ్చిన భూ రికార్డుల్లో తప్పుల సవరణకు ఏడాది వరకు అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో కలెక్టర్లు, ఆర్డీవోలకు, సవరణ అధికారాలు ఇవ్వనుంది అని అన్నారు దీనివల్ల రైతుల భూ సమస్యలు సత్వరమే పరిష్కారం అవుతాయని అన్నారు.

మ్యుటేషన్/సక్సెషన్: ఎకరాకు రూ. 2,500 పట్టాదార్ పాస్ బుక్: రూ. 300, సర్టిఫైడ్ కాఫీ: రూ. 10 రికార్డు సవరణ/అప్పీళ్లు: రూ. 1000 స్లాట్ రీ షెడ్యూల్: తొలిసారి ఫ్రీ, రెండవసారి రూ, 500, చెల్లించాలన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు గంజాయి డ్రగ్స్ నిర్మూలన,సన్న బియ్యం పథకంపై ప్రజలకు అవగాహన కల్పించినారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక



సారధి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష, గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.